క్లుప్తంగా

తిరుమలగిరిలో జూనియర్ కళాశాలకు హామీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రం లో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ తెలిపారు. గురువారం అసెంబ్లీలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. మోత్కూరులో డిగ్రీ కళాశాల, తుంగతుర్తిలో స్మాల్‌కేర్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయాలని కోరారు. వెలుగుపల్లి వద్ద ఉన్న రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని కోరారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధు పథకంలో రూ.100 కోట్ల అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు.

అవినీతికి తావులేకుండా పాలించడమే ఆప్ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

భానుపురి : అవినీతికి తావులేకుండా పాలన సాగించి పథకాలను ప్రజలకు చేరవ చేయడమే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి లేని పాలన అందించడం ద్వారానే ఢిల్లీ లో ఎటువంటి అప్పులు చేయకుండా కేజ్రీవాల్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సూరారపు పరీక్షన్‌రాజు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాము గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఇందారపు రాజ మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు మమత, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ అనూష, నాగమణి పాల్గొన్నారు.

తుంగతుర్తి సీఐగా శ్రీను



తుంగతుర్తి : తుంగతుర్తి సీఐగా డి.శ్రీను గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తుంగతుర్తి సీఐగా పనిచేస్తున్న బ్రహ్మమురారి డీఐజీ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో డీఐజీ కార్యాలయం నుంచి శ్రీను తుంగతుర్తి సీఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ఏఎస్ఐలుగా పదోన్నతి


నర్సయ్య


వెంకన్న

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లికి చెందిన ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఒకేసారి ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. పంది నర్సయ్య సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కాగా పంది వెంకన్న రాచకొండ కమిషనరేట్‌కు ఏఎస్ఐగా వెళ్లారు. పదోన్నతి పొందిన వీరిద్దరిని గ్రామప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

నాగయ్యకు సన్మానం

మద్దిరాల : మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లెద్దు నాగయ్య ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా నియామకం కావడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు గురువారం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బొబ్బిలి వెంకన్న, మద్దెల యాకయ్య, పులిగిల్ల లింగయ్య, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరదాల బహూకరణ

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానానికి దాతలు షోలాపూర్ నుంచి తెచ్చిన ప్రత్యేక పరదాలను(కర్టెన్లు) గురువారం ఆలయంలో బహూకరించారు. కార్యక్రమంలో షోలాపూర్, అర్వపల్లికి చెందిన దాతలు చెన్నా నర్సింహ, చెన్నా రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

20న సర్వసభ్య సమావేశం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 20న జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్–ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. గురువారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి, వర్దెల్లి వీరమల్లు, వడ్లకొండ శ్రీనివాస్, తాళ్లపల్లి సోమన్న, కోడాటి విక్రం, ఎస్‌కె.బాషా, కొడవకంటి వెంకన్న, ఎల్మకంటి నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి


తిరుమలగిరిలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు


భానుపురి : సూర్యాపేటలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఆర్డీఓ సీహెచ్.కృష్ణయ్య, పాల్గొన్న నాయకులు, అధికారులు

తిరుమలగిరి : అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరిలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తా నుంచి ఫంక్షన్ హాల్ వరకు బంజారా నాయకుల ఆధ్వర్యంలో కోలాటాలు, డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందుల సామేల్ మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఐదు ఏళ్లలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని అన్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తానని తెలిపారు. సేవాలాల్ ఆలయ నిర్మాణానికి అర ఎకరం భూమి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బానోతు రాములు, జమ్మిలాల్, లక్ష్మణ్, కిష్టునాయక్, బిచ్చు నాయక్, హీరూనాయక్, రవినాయక్, రామోజీనాయక్, మోహన్, భూక్యా కుమార్, భాస్కర్, రామ్‌ధన్, భగవాన్, రాజశేఖర్, పరదేశ్‌నాయక్, పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు నరేష్, బత్తుల శ్రీను, అర్వపల్లి, తదితరులు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

భానుపురి : బంజారాల ఆరాధ్యుడు సంతు సేవాలాల్ మహారాజ్ అని సూర్యాపేట ఆర్డీఓ సీహెచ్ కృష్ణయ్య అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేటలోని బంజారా భవన్‌లో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేవాలాల్ గిరిజనులను ఐక్యంగా ఉంచేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించడం హర్షణీయమన్నారు. అంతకుముందు బోగ్ బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ కన్వీనర్ ధరావత్ వీరన్న నాయక్, లూనావత్ పాండు నాయక్, భిక్షం నాయక్, చివ్వెంల ఎంపీపీ కుమారి బాబు నాయక్, డి.మంగ్యానాయక్, ధరావత్ అజయ్‌నాయక్, నాగు నాయక్, బాలు నాయక్, ధారాసింగ్, లచ్చిరాం నాయక్, లాలూ నాయక్, వెంకన్న నాయక్, వస్త్రం నాయక్, రఘుపతి నాయక్, మోతిలాల్, హుస్సేన్ నాయక్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని నాణ్యతండాలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను మాజీ ఉపసర్పంచ్ గుగులోతు రెడ్యానాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రాములు, రమేష్, రాములు, కేలోతు మహేష్, కృష్ణ, హర్కావత్ వంశీ, మోతీలాల్ వెంకన్న, శ్రీను, శంకర్, బద్యా, రంజా, పాండు, సోమ్లా, సుమన్, హరిలాల్, బిచ్యా, శ్రీను, గిరిజనులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో..

అర్వపల్లిలో గురువారం మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమావత్ పూల్‌సింగ్‌నాయక్, రమావత్ లాల్, బైరబోయిన మహారాజు, మేకల రాంబాబు, అలువాల వెంకటస్వామి, దడిపల్లి వెంకట్, బింగి శ్రీకాంత్, కొమారి మహేష్, ఈదురు వీరపాపయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, కొమారి మల్లయ్య, ఈద కోటి ప్రసాద్, మేడిపల్లి వేణు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకల్లో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, భాస్కర్, బాలాజీ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లి : నాణ్యతండాలో సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గిరిజనులు


అర్వపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, నాయకులు


తుంగతుర్తి : దేవునిగుట్టతండాలో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ధర్మభిక్షం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి


తుంగతుర్తిలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

తుంగతుర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మభిక్షం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ధర్మభిక్షం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరవలేనివని అన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా సబ్బండ వర్గాలు, పీడిత ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్, బొంకూరి రమేష్, ఎం.వెంకన్న, సైదులు, రాకేష్, లక్ష్మయ్య, మల్లేష్, నాగరాజు, శ్రీకాంత్, కిరణ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సూర్యక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్త జనం


రథసప్తమి వేడుకలకు ముస్తాబైన సూర్య క్షేత్రం

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో శుక్రవారం జరిగే రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు తరలిరానున్నారు. శుక్రవారం ఉదయం సూర్యకిరణాలు సూర్యనారాయణస్వామి మూలవిరాట్‌ను తాకనున్నాయి. రథసప్తమి సందర్భంగా ఉదయం నాలుగు గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ, అభిషేకం, అలంకరణ జరుగనున్నాయి. ఆ తర్వాత 5.30 గంటల నుంచి స్వామి దర్శనం మొదలు కానుంది. అనంతరం భక్త బృందాలచే భజనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. కాగా క్షేత్రంలో రోజంతా అభిషేక కార్యక్రమం జరుగనుంది. రాత్రి ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు..

రథసప్తమి వేడుకల సందర్భంగా కలకత్తానుంచి ప్రత్యేకంగా వివిధ రకాల పూలను తెప్పించి సూర్య క్షేత్రాన్ని అలంకరించారు. క్షేత్రం చుట్టూ భక్తుల సౌకర్యార్థం శామియానాలు ఏర్పాటు చేశారు. భక్తులందరికీ భోజన వసతి కల్పించడానికి కౌంటర్లను ఏర్పాటు చేశారు. భక్తులు తరలివచ్చి ఉత్సవాలను తిలకించాలని క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులారపు జనార్దనస్వామి కోరారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు రూ.1,16,116 విరాళం


విరాళం అందజేస్తున్న వల్లపు కళింగం యాదవ్

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాల కోసం గ్రామానికి చెందిన వల్లపు కళింగం రూ.1,16,116 విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని గురువారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ముక్కాల అవిలమల్లు, బొమ్మెర వెంకన్న, మద్దెల యాకయ్య, మద్దెల భిక్షపతి, ముక్కాల వీరస్వామి, మర్రి చిన్న ఉప్పలయ్య, బీసు చిన్న వీరన్న, వల్లపు నర్సయ్య, కొమరయ్య, రాంమూర్తి, మహేందర్, లింగయ్య, పాపయ్య, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

21న విజయ సంకల్ప యాత్ర


మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు మనోహర్‌రెడ్డి

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఈ నెల 21న బీజేపీ ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని విజయ సంకల్ప యాత్ర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగిడి మనోహర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విజయ సంకల్ప యాత్ర ఈ నెల 20న యాదాద్రి భువనగిరిలో ప్రారంభమై 21న తుంగతుర్తి నియోజకవర్గానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, రాంబాబు, మహేందర్, చిరంజీవి, శంకర్, సాగర్, రాజు, రమేష్, నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీతిరుపతమ్మగోపయ్య జాతర పోస్టర్ ఆవిష్కరణ


చీదెళ్లలో జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఈ నెల 24 నుంచి 29వరకు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డిలు తెలిపారు. గురువారం దేవాలయ ప్రాంగణంలో జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిజిగ గోపి, వైస్ చైర్మన్ రాజీవ్‌గాంధీ, జూలకంటి రాజశేఖర్‌రెడ్డి, కీర్తి వెంకట్రావు, సంతోష్, జాల సైదులు, సీతారాములు, గొట్టిపర్తి గోవింద్, వెన్న అమృతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'పుల్వామా' అమరవీరులకు నివాళి


కాసర్లపహాడ్‌లో నివాళులర్పిస్తున్న యువకులు

అర్వపల్లి : పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భద్రతా సిబ్బందికి మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో యువకులు గురువారం రాత్రి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొవ్వొత్తులు వెలిగించి ఊరేగింపు జరిపారు. అనంతరం అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంకోసం అమరులైన భద్రతా సిబ్బంది త్యాగాన్ని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని పేర్కొన్నారు. అమర జవానులకు మద్దతుగా నినాదాలు చేశారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో కార్మికులు కీలకం


జాజిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

అర్వపల్లి : పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్మికులు కీలకమని ఎంపీడీఓ బి.సందీప్‌కుమార్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులను సన్మానించారు. పల్లెల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను కార్మికులు రేయింబవళ్లు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, బిల్ కలెక్టర్ మాగి నాగయ్య, సుతారపు పిచ్చయ్య, తాడూరి ఆంజనేయులు, సిబ్బంది వీరయ్య, భీముడు, జలేందర్, సతీష్, రాంమూర్తి, శ్రీరాములు, సోమనర్సమ్మ, వెంకటమ్మ, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వంట గదులు లేక ఇబ్బందులు


అనాజిపురంలో మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడుతున్న రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్ : అనాజిపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో వంట గదులు లేకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం ఆయన ఆదర్శ పాఠశాలలో మాట్లాడారు. పాఠశాలలో 300మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి మధ్యాహ్న భోజనం అందించేందుకు నిర్వాహకులకు వంటగదులు లేవని తెలిపారు. ప్రభుత్వం వంటగ్యాస్‌లు పంపిణీ చేయడంతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, రేణుక, ఎల్లమ్మ, మానస, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న శివకుమార్, పాల్గొన్న నాయకులు


నాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగే గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వాజిద్, చిత్తలూరి లింగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : శుక్రవారం జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ ఉప్పలయ్య, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వనం సోమయ్య, కడారి నర్సింహ పాల్గొన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకత్వంలో శుక్రవారం నిర్వహించే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య కోరారు. కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేర్పుల లక్ష్మయ్య, గొడ్డలి నర్సయ్య, కందుకూరి కొండయ్య, వెంకన్న, బొమ్మగాని జాని, సోమయ్య, ప్రసాద్, బొమ్మగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దెల రాంమూర్తి, వెంకట్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

నిర్వహణ లోపం.. నిరుపయోగం

- అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో నిరుపయోగంగా మారిన నీటితొట్లు
- ఏళ్ల తరబడి నిలిచిపోయిన నీటి సరఫరా
- వేసవి సమీపిస్తున్నందున వినియోగంలోకి తేవాలంటున్న రైతులు


పాశ్యానాయక్ తండాలో శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారిన నీటితొట్టి

చివ్వెంల : చివ్వెంల మండలంలోని పలు గ్రామాల్లో ఆరేళ్ల క్రితం ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన నీటితొట్లు నిర్వహణ సరిగా లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. వేల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన నీటితొట్టిలు ఉపయోగపడుతున్నాయా.. పశువులకు తాగునీరు అందిస్తున్నామా.. అని పరిశీలించాల్సిన అధికారులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారుల అలసత్వంతో పశువులకు శాపంగా మారింది. చివ్వెంల మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటివరకు 15 గ్రామాల్లో మాత్రమే నీటితొట్లను నిర్మించారు. ఒక్కో నీటితొట్టికి రూ.24 వేల నిధులు కేటాయించారు. నిర్మించిన వరకు బాగానే ఉన్నా ఆ తర్వాత వాటి నిర్వహణ లేకుండాపోయింది. దీంతో నీటి తొట్లకు నీటి సరఫరా నిలిచిపోయింది. చాలా గ్రామాల్లో నీటితొట్టిలు శిథిలావస్థకు చేరి వాటి చుట్టూ పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. వేసవి కాలంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ఇప్పటికైనా అధికారులు నీటి తొట్టిలను తిరిగి వినియోగంలోకి తేవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

అందుబాటులోకి తీసుకురావాలి

ప్రభుత్వం పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టిలను అధికారులు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి. ఎండాకాలంలో పశువులకు తాగునీటికి ఇబ్బందిగా ఉంటుంది. అధికారుల స్పందించి నీటి తొతోట్టిలను శుభ్ర పరిచి వాటిలో నీరు నింపాలి.

- ధరావతు క్రిష్ణ, పాశ్యానాయక్ తండా

పశువుల దాహార్తిని తీర్చాలి

పశువుల తాగునీటి కోసం నిర్మించిన నీటి తొట్టిలు నిర్వహణ సరిగా లేకపోవడంతో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల నీటితొట్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. వేసవిలో పశువులకు తాగునీటిని అందించేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- కొండ వెంకన్న, రైతు, వట్టిఖమ్మంపహాడ్

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ


నోట్ బుక్స్, ప్లేట్లు అందిస్తున్న దాతలు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని మక్తాకొత్తగూడెం గ్రామానికి చెందిన బండారి వీరబాబు, కీర్తిల కుమార్తె యక్షిత పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం మధ్యాహ్న భోజన ప్లేట్లు, ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తిప్పర్తి భిక్షం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, కె.ప్రవీణ్, బండారి మహేష్, బత్తుల రామకృష్ణ, వంగాల మహేష్, పరాల ప్రవీణ్, తిప్పర్తి గంగరాజు పాల్గొన్నారు.

లైబ్రేరియన్ ఉద్యోగానికి ఎంపిక

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల పాఠశాలల లైబ్రేరియన్ ఫలితాల్లో మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన వేముల ధనలక్ష్మి ఉద్యోగం సాధించింది. వేముల ధనలక్ష్మి గురువారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్న సందర్భంగా పస్తాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు మల్యాల అశోక్, గ్రామస్తులు ఆమెను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మనాగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తక్కువ ఎత్తుగా వెళ్లిన విమానం.. స్థానికుల ఆశ్చర్యం


తక్కువ ఎత్తులో వెళ్తున్న విమానం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని బొల్లంపల్లితోపాటు సమీప గ్రామాల నుంచి గురువారం ఓ విమానం తక్కువ ఎత్తు నుంచి వెళ్లింది. అంత కిందుగా విమానం వెళ్లడంతో వ్యవసాయ భూముల్లోని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఆశ్చర్యంతో ఆసక్తిగా తిలకించారు.

ఆర్థికసాయం అందజేత

చివ్వెంల: గుంజలూరుకు చెందిన మొలుగూరి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సుంకరి ఉపేందర్, పెద్ది అంజయ్య, ఐతరాజు రామమల్లు, శ్యాంసుందర్‌రెడ్డి, కొణకంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.